# జాతకం

# నేను పై చదువులు చదువుతానా?

పేరు: చిమ్మా శ్రీనివాస్
పుట్టినతేది: 29-04-70 (బుధవారం)
సమయం: మధ్యాహ్నం 1.20 ని॥
జన్మస్థలం: చిక్కవరం గ్రామం, గన్నవరం మండలం, కృష్ణా జిల్లా
ప్రశ్న: ఇప్పటివరకు ఏ పని చేసినా కలిసిరావడం లేదు. దయచేసి పరిష్కార మార్గం చూపండి.

మీకు 2010 దాకా గురుదశ నడిచింది. మీ లగ్నానికి అది బాధక దశ. అందువల్ల మీరేం చేసినా కలిసి రాలేదనిపిస్తున్నది. అలాగే ఇప్పుడు అనగా 2013 దాకా మీరు ఏ కొత్త పని తలపెట్టినా కొన్ని సమస్యలు రావచ్చు. అయితే కొన్ని పరిష్కారాలు పాటిస్తే కొంత ఉపశమనం ఉంటుంది. ఈ క్రింది పరిహారాలను తప్పకుండా పాటించండి.

★ మీకు ఈశాన్యం పనికిరాదు.
★ కనకపుష్యరాగం ధరించకూడదు.
★ ప్రతి గురువారం దేవాలయ సందర్శన చేయండి.
★ వీలైతే వజ్రం (డైమండ్) ధరించండి.
★ శనికి శాంతి చేయించగలరు.
★ 2013 జూలై తరువాత చాలా బాగున్నది.

★★★

శ్రీయుత గౌరవనీయులైన ఈదుప్గంటి పద్మజారాణి గారికి నమస్కారములు. నాపేరు బొడ్డుపల్లి క్రాంతికుమార్. జన్మస్థలం పెద్ద పల్లి, కరీంనగర్ జిల్లా. నేను 2003-05 లో ఇంటర్ (బైపీసీ) ఉత్తీర్ణుడనయ్యాను. తదుపరి డిగ్రీలో చేరాను కాని మధ్యలోనే ఆపివేయడం జరిగింది. ప్రస్తుతం నేను నిరు ద్యోగిని. కానీ నాకు పై చదువులు చదవాలని ఉన్నది. దేశానికి ఏదోవిధంగా ఉపయోగపడాలని ఉన్నది. నేను పై చదువులు చదువుతా నా? నాకు ఉద్యోగం దొరకుతుందా? నాకు ఏలినాటి శని ఏమైనా ఉందా? ఇప్పుడు నేను ఏం చేయాలి? దయచేసి సరైన సలహా ఇవ్వండి.

మీరు ఇచ్చిన వివరాలు సరైనవి అయినట్లయితే... ఇప్పుడు మీకు నడిచే దశలు బాగానే ఉన్నాయి. ఈ నెల నుంచి (2012 మే) బాగుంటుంది. కొన్ని పరిహారాలు పాటించండి.

★ ఆగ్నేయ దోషం లేని ఇల్లు మంచిది.
★ 'శ్రీ రాజమాతంగ్యైనమః' అని రోజు 108 సార్లు పఠించండి.
★ డైమండ్ వుంటే తీసెయ్యండి.
★ ప్రతిరోజు సూర్య నమస్కారాలు చేస్తూ, ఆదిత్య హృదయం పారాయణ చేయడం చాలామంచిది.

★★★

పేరు: పైడా నాగభాగ్యలక్ష్మీ
పుట్టినతేది: 11-06-90
సమయం: మధ్యాహ్నం 3-03 ని॥
జన్మస్థలం: బాపట్ల మండలం, గుంటూరు జిల్లా

ఈ క్రింది పరిహారాలు పాటించండి అంతా శుభమే జరుగుతుంది.

★ నిత్యం సూర్య నమస్కారాలు చేయాలి.
★ ఇంద్రనీలం (1 కేరెట్) కుడిచేతి మధ్యవేలికి ధరించండి.
★ మీకు తూర్పు దిశ పనికిరాదు.
★ ప్రతి ఆదివారం నవగ్రహ దేవాలయాన్ని సందర్శించండి.

★★★

నా పేరు కాళహస్తి శేషగిరిరావు, పుట్టినతేది: 30-04-64, సమయం: ఉదయం 4-55, 5 గంటల మధ్యలో. జన్మస్థలం: నెల్లూరు.

నా పుట్టినతేది ప్రకారం నాది ఏ నక్షత్రం? ఏ రాశి? నాకు ఉద్యోగాభివృద్ధి ఉన్నదా? ఆర్థిక నష్టాలు ఎక్కువగా ఉన్నాయి. దయచేసి పరిష్కారం తెలుపండి.

మీది జ్యేష్ఠ నక్షత్రం, 2వ పాదం, వృశ్చికరాశి. అయితే ప్రస్తుతం మీకు ఏలినాటి శని దశ నడుస్తున్నది. 2011లో మొదలైన ఈ దశ 2018 దాకా ఉన్నది. ఈ సమయంలో మీకు వృత్తిపరమైన అభివృద్ధి 2012 మే తరువాత తప్పకుండా ఉన్నది. ఈ క్రింది పరిహారాలు పాటించండి.

★ ప్రతి శనివారం నవగ్రహదేవాలయానికి వెళ్లండి (19 శనివారాలు).
★ మీకు పడమర ముఖద్వారం పనికిరాదు.
★ నీలం, నవరత్నాలు ధరించివుంటే వెంటనే తీసెయ్యండి.
★ రూబీ - కుడిచేతి ఉంగరం వేలికి ధరించండి.
★ 'లింగాష్టకం' పఠించండి.

మీ సందేహాలని క్లుప్తంగా (మనిషికి 1 ప్రశ్న మాత్రమే) ఈ క్రింది వివరాలు వ్రాసి పంపండి. (పుట్టిన తేదీ వివరాలు లేనివారు 108 లోగా ఒక సంఖ్య వ్రాసి పంపండి. ఇది ప్రశ్న పద్ధతి, మనిషికి ఒక్క ప్రశ్న మాత్రమే)

పేరు : ..............................
పుట్టిన తేదీ : ..............................
పుట్టిన సమయం : ..............................
పుట్టిన వూరు (మండలం) : ..............
ప్రశ్న : ..............................

పై వివరాలతో కూడిన లెటర్‌ను ఈ క్రింది అడ్రస్‌కు పంపండి...

'జాతకం'
'సూర్య' ఆదివారం
*సూర్యసౌధ, ప్లాట్ నెం: 22, రోడ్ నెంబర్: 5, జూబ్లీహిల్స్, హైదరాబాద్-33,*
*ఫ్యాక్స్: 040 2360 0024*
sunday@suryaa.com

★★★

పేరు: అంగిరి రాజ్‌కుమార్
పుట్టినతేది: 12-06-73
సమయం: సాయంత్రం 5-35 ని॥లకు
జన్మస్థలం: మెట్‌పల్లి, కరీంనగర్ జిల్లా
చదువు: ఎం.ఏ (తెలుగు), టి.పి.టి, తెలుగు పండిట్

గవర్నమెంట్ ఉద్యోగానికి అవకాశాలు కొంచెం తక్కువ వున్నా కూడా మీరు పుణ్యబలం పెంచుకొని ఆ దిశగా ప్రయత్నించగలరు. అయితే ఈ క్రింది ముఖ్యమైన పరిహారాలు మాత్రం తప్పనిసరిగా పాటించాలి.

★ కెంపు ధరించండి.
★ ఏలినాటి శని ప్రభావం వల్ల ఇబ్బంది లేకుండా శని, గురు జపం చేయడం అవసరం.
★ ప్రతి సోమవారం దేవాలయ సందర్శన చేయాలి.
★ శివునికి రుద్రాభిషేకం (సోమవారం) చేయాలి.
★ మీ ప్రయత్నాలు 2012 మే నుండి 2013 మే లోగానే ఫలించే సూచనలున్నాయి.

★★★

పేరు: తొత్తరమూడి జగజ్జీవనరావు
పుట్టినతేది: 21-12-90, మ 2-30 ని॥లకి
జన్మస్థలం: కొండకుదురులంక (అయినవల్లి మండలం), తూర్పు గోదావరి జిల్లా
ప్రశ్న: డిగ్రీ పూర్తి అయింది. ఇంకా చదువుతానా? లేదా?

మీకు ఇంకా ఉన్నత విద్య వుంది. అలాగే ఈ సమయంలో మంచి జాబ్ సూచనలున్నాయి.

★ ఉత్తరం దిశ పనికిరాదు.
★ దుర్గాదేవికి కుంకుమ పూజ (బుధవారం) చేయండి.

- డా. ఈదుప్గంటి పద్మజారాణి
జ్యోతిష్య వాస్తు పండితురాలు